క్లుప్తంగా

రేణుకా యల్లమ్మకు పూజలు

తాడిమర్రి: తూర్పు చెరువుకట్ల వద్ద కొలువైన రేణుకా యల్లమ్మ అమ్మవారికి మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మొక్కులు తీర్చుకున్నారు. డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నోటు పుస్తకాలు అందజేత

బత్తలపల్లి: మండలంలోని గుమ్మల్లకుంట గ్రామానికి చెందిన వరిమడుగు ఓబిరెడ్డి మంగళవారం ఈదుల ముష్టూరు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రూ.16వేల విలువైన నోటు పుస్తకాలు అందజేశారు. హెచ్‌ఎం నారాయణ రెడ్డి ఉపాధ్యాయులు ప్రసాద్, చెన్నకేశవ, చిట్టి బాల ఓబిరెడ్డి పాల్గొన్నారు.

మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన బత్తల హరిప్రసాద్



మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో బత్తల హరిప్రసాద్, బత్తల వెంకటరమణ

కదిరి అర్బన్: రాష్ట్ర భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మంగళవారం వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తల హరిప్రసాద్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బత్తల వెంకటరమణ తిరుపతిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

విరివిగా మొక్కలు నాటండి



మొక్కలు నాటుతున్న దృశ్యం

గాండ్లపెంట: తూపల్లి గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో ఎఫ్‌ఈఎస్ (ఫౌండేషన్ ఫర్ ఎకాలజికల్ సర్వీస్) సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం వనమహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. సంస్థ సూపర్‌వైజర్ సుభాషిణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. హెచ్‌ఎం షంషీర్, వైఎస్సార్‌సీపీ నాయకుడు సిద్దారెడ్డి, సంస్థ సీఆర్పీ బేబి పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి



గంగలక్ష్మి(ఫైల్)

బత్తలపల్లి: తహసీల్దార్ కార్యాలయం వద్ద గత శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న ధర్మవరంలోని రాజేంద్రనగర్‌కు చెందిన గంగలక్ష్మి(52) అనే మహిళ మృతి చెందినట్లు బత్తలపల్లి పోలీసులు తెలిపారు. ఆమె తన కుమారుడు వెంకటేష్‌తో కలిసి బైక్‌పై డి.చెర్లోపల్లిలోని సమీప బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి వస్తుండగా అదుపు తప్పి పడిపోయారు. తీవ్రంగా గాయపడిన గంగలక్ష్మిని అనంతపురంలోని ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

శ్రీహరికోటకు ప్రత్యేక బస్సులు

కదిరి అర్బన్: ఈ నెల 13న చంద్రయాన్ -2 రాకెట్ లాంచింగ్‌ను వీక్షించేందుకు కదిరి ఆర్టీసీ డిపో నుంచి శ్రీహరికోటకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు నడుపుతున్నట్లు డీఎం మైనోద్దీన్ మంగళవారం తెలిపారు. వివరాలకు 7382859729 సెల్‌నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

9న కంటి వైద్య శిబిరం

ధర్మవరం అర్బన్: పట్టణంలోని కళాజ్యోతిలో ఈనెల 9న నిర్వహించనున్న కంటి ఆపరేషన్ల వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని రోటరీక్లబ్ అధ్యక్షుడు జయసింహ సూచించారు. ఈమేరకు స్థానిక సాంస్కృతిక మండలిలో మంగళవారం ఆయన పోస్టర్లు ఆవిష్కరించారు. బెంగళూరులోని శంకర్ కంటి ఆసుపత్రి వైద్యులు కంటి పరీక్షలు చేస్తారని తెలిపారు. కార్యదర్శి నాగభూషణ, కోశాధికారి సుదర్శనగుప్త, క్యాంపు చైర్మన్ నరేంద్రరెడ్డి, రోటరీక్లబ్ సభ్యులు రత్నశేఖర్‌రెడ్డి, శివయ్య, సత్రశాల ప్రసన్నకుమార్, కొండయ్య, హరి పాల్గొన్నారు.

తేనెటీగల పెంపకంపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న మహమ్మద్ అలీ

తలుపుల: గొల్లపల్లి తండాలోని నారాయణమ్మ పొలంలో సుస్థిర వ్యవసాయ కేంద్రం ఆధ్వర్యంలో తేనెటీగల పెంపకంపై మంగళవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. గుంటూరుకు చెందిన మహమ్మద్ అలీ హాజరై తేనెటీగల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సీఎస్‌ఏ సంస్థ స్టేట్ కోఆర్డినేటర్ ఆదినారాయణ, అగ్రి పీఏ రవితేజ, బ్లాక్ కోఆర్డినేటర్ శ్యామల, గంగులప్ప, రమణ పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'తో అర్హులందరికీ లబ్ధి



ఎం.అగ్రహారంలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి

- ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి

నల్లచెరువు: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులందరికీ లబ్ధి చేకూరుతోందని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఎం.అగ్రహారం సచివాలయంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ రమణారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ జగనన్న సురక్ష ద్వారా 11 రకాల ధ్రువీకరణ పత్రాల సేవలను ప్రజలకు ఉచితంగా అందజేస్తున్నామన్నారు. దరఖాస్తు చేసుకున్నవారికి అక్కడికక్కడే సర్టిఫికెట్లను అందిస్తామన్నారు. అనంతరం 333 మందికి వివిధ రకాల స్టిఫికెట్లను ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శకుంతల, తహసీల్దార్ రవి కుమార్, వైస్ ఎంపీపీ నారాయణస్వామి, సర్పంచ్ శ్రీనాథ్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రాజశేఖర్, నాయకులు సానే హరినాథ్‌రెడ్డి, సీ.చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్.ప్రభాకర్‌రెడ్డి, మహదేవరెడ్డి, సి.హరినాథ్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి గోవిందప్ప, వేమారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తనకల్లు: మండల పరిధిలోని ఈతోడు గ్రామ సచివాలయంలో మంగళవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి పాల్గొన్నారు. కుల, ఆదాయ, వివాహ, జనన, మరణ తదితర ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్నవారికి ఆయన సర్టిఫికెట్లు అందజేశారు. స్పెషలాఫీసర్ సూర్యనారాయణ, ఎంపీడీఓ పూల నరసింహులు, తహసీల్దార్ శోభ సువర్ణమ్మ, డీటీ మధునాయక్, సర్పంచులు నాగేంద్ర, కృష్ణారెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ రామ్‌దేశాయ్, నాయకులు శ్రీనివాసుల నాయుడు, శ్రీధర్‌రెడ్డి, రామమోహన్‌రెడ్డి, శంకర్ రెడ్డి, బాల్‌రెడ్డి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్పీకుంట: మండల పరిధిలోని ఎదురుదోన గ్రామం జీఎస్‌డబ్ల్యూఎస్ క్యాంపులో మంగళవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే సిద్దారెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఎదురుదోన సచివాలయ పరిధిలోని ఎదురుదోన, తిమ్మమ్మమర్రిమాను పంచాయతీలలో వివిధ సమస్యలపై 677 టోకెన్లు అందించగా 628 సమస్యలను అధికారులు పరిష్కరించారన్నారు. అనంతరం లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందించారు. ఎంపీపీ ఈటిరాము, సర్పంచ్‌లు నాగమునీశ్వరనాయుడు, విష్ణుమూర్తి, జేసీఎస్ అధ్యక్షుడు ఆదినారాయణరెడ్డి, ఎంపీడీఓ ఆదినారాయణ, తహసీల్దార్ నరేంద్రకుమార్, ఈఓఆర్డీ మనోహర్, బీసీసెల్ కన్వీనర్ ఆదెప్పనాయుడు, గ్రామకన్వీనర్లు సాంబ, కృష్ణారెడ్డి, నాయకులు కేశవ, గంగాద్రి, రంగారెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో జనరంజక పాలన



సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

- ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

ఓడీ చెరువు: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతి ఇంటి వద్దకూ సంక్షేమ పథకాలు తీసుకొచ్చి జనరంజక పాలన అందిస్తున్నారని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొండకమర్ల సచివాలయం-2 పరిధిలోని చెరువు మునెప్పగారిపల్లి, కొండ తిమ్మయ్య గారిపల్లి, నవాబుకోట, గజ్జిబండతండా గ్రామాల్లో మంగళవారం జరిగిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజాసంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేశారు. ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ వంటి సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని సూచించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జనరంజక పాలన అందిస్తున్న సీఎం జగనన్న ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చారన్నారు. అర్హత ఉండి ఇంకా పలు కారణాలతో పథకాలు అందని కుటుంబాలను కూడా గుర్తించి వారికి లబ్ధి చేకూర్చేందుకు జగనన్న సురక్ష కార్యక్రమం తీసుకువచ్చినట్లు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో జగనన్నను మరోమారు ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ రామనాథరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ దీపికారెడ్డి, ట్రాన్స్‌కో ఏఈ రామసురారెడ్డి, జెడ్పీటీసీ కుర్లి దామోదర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ కన్వీనర్ రాజునాయుడు, సచివాలయ కన్వీనర్ ఆనంద రెడ్డి, సహకార సంఘం అధ్యక్షుడు ఎద్దుల రామసుబ్బారెడ్డి, మండల అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ లక్ష్మిరెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు నిషార్ అహమ్మద్, మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి షామీర్‌బాషా, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మలక అశ్వర్థరెడ్డి, సర్పంచు జగన్‌మోహన్‌చౌదరి, నాయకులు జయపాల్‌రెడ్డి, రమణ, జగన్నాథరెడ్డి,మధుసూదనరెడ్డి, వెంకటనారాయణ, రవీంద్రరెడ్డి, నాగప్ప, బావాజీ పాల్గొన్నారు.

రాజకీయ లబ్ధి కోసమే టీడీపీ ఆరోపణలు

- వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ నాయకుడు బండారు పెద్దఓబిలేసు



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ ఎస్సీసెల్ నాయకులు

తాడిమర్రి: టీడీపీ కార్యకర్తలపై కక్ష సాధిపుకు దిగాల్సిన అవసరం వైఎస్సార్ సీపీకి లేదని, టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎస్ రాజు 420 అని వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ నాయకుడు బండారు పెద్దఓబిలేసు వివర్శించారు. డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి గృహంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తాడిమర్రికి చెందిన టీడీపీ కార్యకర్త పీ.గణేష్ సర్పంచ్‌గా పోటీ చేయడంతో కక్ష పెంచుకుని అతనికి చెందిన చీనీచెట్లు నరికారని ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి, పెద్దకోట్ల బాబుపై ఎంఎస్ రాజు చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే టీడీపీ వారు నీచరాజకీయాలకు దిగుతున్నారని ఆరోపించారు. తాడిమర్రికి చెందిన టీడీపీ నాయకుడు ముంటిమడుగు హర్షవర్ధన్ కార్యకర్తలను ప్రలోభాలకు గురి చేస్తూ పెద్దకోట్ల బాబుపై దాడికి దిగారన్నారు. ఆ కేసును నీరు గార్చడానికే గణేష్ చీనీతోటలో వారే చీనీచెట్లను నరుక్కొని పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి అనుచరుడు పెద్దకోట్ల బాబుపై నెడుతున్నారన్నారు. సమావేశంలో బండారు గణేష్, పెద్దకోట్ల బాబు, పెద్దకోట్ల నాగరాజు, బండారు నారాయణస్వామి, బండారు నరేంద్ర, బీసాలి లక్ష్మీనారాయణ, బీసాని లక్ష్మన్న, బీసాని నరసింహుడు, బీసాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన వీరారెడ్డి,వెంకటనారాయణతో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

ఓడీ చెరువు: ఓడీ చెరువు మండలం కొండకమర్ల పంచాయతీ పరిధిలోని నవాబుకోటలో టీడీపీకి చెందిన వీరారెడ్డి, వెంకటనారాయణ కుటుంబాలు మంగళవారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిని ఆయా కుటుంబాలవారు తమ ఇళ్లకు సాదరంగా ఆహ్వానించి ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. కార్యక్రమంలో సహకార సంఘ అధ్యక్షుడు ఎద్దుల రామసుబ్బారెడ్డి, అగ్రి అడ్వైజరీ బోర్డు అధ్యక్షుడు లక్ష్మిరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి



ధర్మవరంలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

ధర్మవరం: మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని పట్టణంలోని గ్రంథాలయంలో మంగళవారం గ్రంథాలయాధికారిణి అంజలి సౌభాగ్యవతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఓడీ చెరువు: ఓడీ చెరువు మండల కేంద్రంలో మంగళవారం బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతి నిర్వహించారు. ఎం.ఎస్.షబ్బీర్ పాల్గొన్నారు.

ఎన్పీకుంట: ధనియానిచెరువు ప్రాథమిక పాఠశాలలో అల్లూరి సీతారామరాజు చిత్ర పటానికి ప్రధానోపాధ్యాయుడు గంగాధర్‌యాదవ్ నివాళి అర్పించారు.

కమనీయం..గ్రామోత్సవం



షిరిడీసాయిబాబా ఉత్సవమూర్తి ఊరేగింపు

ధర్మవరం అర్బన్: పట్టణంలోని సాయినగర్‌లో వెలసిన శ్రీ షిరిడీసాయిబాబా ఆలయంలో గురుపార్ణమిని పురస్కరించుకుని రెండోరోజు మంగళవారం సాయంత్రం షిరిడిసాయిబాబా గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. విద్యుత్ దీపాలంకరణలో అలంకరించిన వెండి రథంలో స్వామివారి ఉత్సవమూర్తిని కొలువుదీర్చి మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ ఊరేగించారు. ఈ సందర్భంగా షిరిడీసాయిబాబా నామస్మరణతో పట్టణమంతా మార్మోగింది. కర్ణాటక, కేరళ కళాకారులు డప్పువాయిద్యాలతో ప్రత్యేకంగా ఆకట్టుకున్నారు. విచిత్ర వేషధారణలు, పెద్ద పెద్ద బొమ్మలు పట్టణవాసులను ఆకట్టుకున్నాయి. గ్రామోత్సవాన్ని తిలకించేందుకు పట్టణవాసులు తరలివచ్చారు. శ్రీ షిరిడిసాయిబాబా సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

ఇచ్చిన ప్రతి హామీనీ నెరవేర్చాం

- ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



ధ్రువీకరణపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గిరిజమ్మ

ఆత్మకూరు: ఎన్నికల ముందు నియోజవర్గ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీనీ నెరవేర్చి మాట నిలబెట్టుకున్నామని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తెలియజేశారు. మంగళవారం సనప గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం జగనన్న చిత్ర పటానికి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గిరిజమ్మతో కలిసి క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ పార్టీలతో సంబంధం లేకుండా పథకాలు అందిస్తోందన్నారు. టీడీపీ జీవిత కాలంలో చేయలేని మంచి పనులు వైఎస్సార్‌సీపీ అధికారంలోకొచ్చిన తర్వాత నాలుగేళ్లలో పూర్తి చేశామన్నారు. అధికారం కోసం పరిటాల కుటుంబం గ్రామాల్లో చిచ్చు పెడుతోందని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఈ నెల 8న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కళ్యాణదుర్గం వస్తున్నారని తోపుదుర్తి రిజర్వాయర్‌పై చర్చించి, ఎన్నికలలోపు తోపుదుర్తి రిజర్వాయర్ 25 శాతం పనులు అయ్యేలా చేస్తామని తెలిపారు. పీఏబీఆర్ నుంచి ఆత్మకూరు, అనంతపురం రూరల్ మండలాలకు సంబంధించి రూ.65 కోట్లు టెండర్లు పూర్తి అయ్యాయన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 17 వేల ఇళ్లను మంజూరు చేయించామన్నారు. ఈ నెల 10 నుంచి అమ్మ డెయిరీకి పాలు సేకరిస్తామన్నారు. 2024లో వచ్చేది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమేనని తెలిపారు. అనంతరం లబ్దిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. తహసీల్దార్ షర్మిల, ఎంపీపీ సుబ్బర హేమలత, వైస్ ఎంపీపీ విజయ్‌కుమార్, నీలిమ, ఎంపీటీసీ పుష్పావతి, రంగంపేట సర్పంచ్ ఉజ్జినప్ప, గ్రామ సచివాలయాల కన్వీనర్ నరసింహారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి చంద్రశేఖర్ రెడ్డి, మండల కన్వీనర్ బాలపోతన్న, యూత్ కన్వీనర్ కొండారెడ్డి, నాయకులు గోపాల్‌రెడ్డి, నరసింహా, ఆతికిరెడ్డి, భాస్కర్, భాస్కర్‌రెడ్డి ,మాజీ సర్పంచ్ యల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

డీపీటీఓపై కలెక్టర్‌కు ఫిర్యాదు



కలెక్టర్ అరుణ్‌బాబుకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పుట్టపర్తి టౌన్: జిల్లా వ్యాప్తంగా ఆర్టీసీలో పనిచేస్తున్న ఏపీపీడీటీ ఉద్యోగులను జిల్లా ప్రజారవాణా అధికారి(డీపీటీఓ) మధుసూదన్ వేధింపులకు గురిచేస్తున్నారని,ఆయనపై చర్యలు తీసుకోవాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబును కలెక్టరేట్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. నాయకులు మాట్లాడుతూ జిల్లా ప్రజారవాణా అధికారి కేంద్ర కార్యాలయం ఇచ్చిన నిబంధనలు అమలు చేయడం లేదని, వార్షిక ఇంక్రిమెంట్లు నిలుపుదల చేస్తున్నారని, ప్రశ్నిస్తే సస్పెండ్ చేయడం, లేదా సిబ్బందితో డబుల్ డ్యూటీలు చేయిస్తూ వేధిస్తున్నారని ఆరోపించారు. షబ్బీర్, శ్రీరాంనాయక్, రాజారెడ్డి, రవితేజ, విజయలక్ష్మి, భైరిశెట్టి, లక్ష్మీనారాయణ, శివశంకర్, మధుసూదన్, ముద్దప్ప పాల్గొన్నారు.

జగనన్నకు రుణపడి ఉంటాం



జగనన్న చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

కదిరి అర్బన్: హెచ్‌ఎంలకు ఎంఈఓ 1,2లుగా పదోన్నతులు కల్పించినందుకు సీఎం జగనన్నకు ప్రధానోపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈమేరకు వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి మంగళవారం పాలాభిషేకం చేశారు. సీఎం జగనన్నకు రుణపడి ఉంటామన్నారు, విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ, ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డికి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. గోవిందరెడ్డి,జంషీద్, శివయ్య,శ్రీనివాసులు, రఘునాథ్‌రెడ్డి,మనోహర్‌రెడ్డి, శంకర్‌నారాయణ పాల్గొన్నారు.

వ్యక్తికి గాయాలు

కదిరి టౌన్: పట్టణంలోని రాయలసీమ సర్కిల్‌లో మంగళవారం బైక్, టిప్పర్ ఢీకొని సైదాపురానికి చెందిన మధుసూదన్ అనే వ్యక్తి గాయపడ్డాడు. బాధితుడిని కదిరి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు పట్టణ పోలీసులు తెలిపారు.

నేడు బహిరంగ ప్రజావేదిక

చెన్నేకొత్తపల్లి: మండలంలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన ఉపాధి హామీ పనులపై బుధవారం ఉదయం 10 గంటలకు బహిరంగ ప్రజావేదిక (ఓపెన్ ఫోరం) నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ గంగావతి తెలిపారు.

సంక్షిప్త సమాచారం

రేపు ఎన్.పి.కుంటలో గడప గడపకూ..

ఎన్పీకుంట: మండల కేంద్రంలో గురువారం ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి ఆధ్వర్యంలో 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీపీ ఈటిరాము, ఎంపీడీఓ ఆదినారాయణ మంగళవారం తెలిపారు.

నేడు 'జగనన్న సురక్ష'

బత్తలపల్లి: మండల కేంద్రంలోని సచివాలయం -2లో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ యుగేశ్వరిదేవి, ఎంపీడీఓ సౌజన్యకుమారి తెలిపారు. 11 అంశాలకు సంబంధించి సర్టిఫికెట్లు అవసరమైనవారు సంప్రదించాలన్నారు.

అక్కదేవతలకు పూజలు

అమడగూరు: హరిపురంలో అక్కదేవతలకు మంగళవారం ఘనంగా పూజలు నిర్వహించారు. ఏడుగురు బాలికలను కూర్చోబెట్టి ప్రత్యేక పూజలు చేశారు.

ఉపాధ్యాయులకు సన్మానం

పుట్టపర్తి టౌన్: కొత్తచెరువు మండలం పాతదేవరపల్లి గ్రామంలో ఉపాధ్యాయులుగా పనిచేస్తూ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు సుబాషిణి, కుమార్‌ను పూలమాలతో సత్కరించారు.

ఉపాధి పనులపై ఓపెన్ ఫోరం

నల్లచెరువు: మండలంఓ 2022-2023 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఉపాధి పనులపై నిర్వహించిన సామాజిక తనిఖీకి సంబంధించి మంగళవారం స్థానిక ఆస్పత్రి ఆవరణలో ఓపెన్‌ఫోరం నిర్వహించారు. పీడీ రామాంజనేయులు, అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రెహానా బేగం, ఎంపీడీఓ శకుంతల, ఏపీ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

అమడగూరు: నూతన ఎంఈఓలు 1-2గా జిలాన్ బాషా, సంపూర్ణ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.

పెద్దమ్మకు బోనాలు

చెన్నేకొత్తపల్లి: మేడాపురంలోని గ్రామదేవత పెద్దమ్మకు గ్రామస్తులు మంగళవారం బోనాలు తీసుకెళ్లారు. అమ్మవారు మూల విరాట్‌కు ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు.

నష్టపోయిన ప్రతి రైతుకూ బీమా ఇవ్వాలి

కనగానపల్లి: పంటలు నష్టపోయిన ప్రతి రైతుకూ బీమా పరిహారం అందించి ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఏఓ కార్యాలయం ముందు రైతు సంఘం నాయకులు ఆందోళన నిర్వహించారు. జిల్లా గౌరవాధ్యక్షుడు మహదేవ, బాలరాజు, గోవిందు, నాగరాజు, ముత్యాలప్ప, ఈశ్వరయ్య, వెంకటలక్ష్మి, రాము, మహానంద పాల్గొన్నారు.

అమ్మవార్లకు బోనాలు

ధర్మవరం అర్బన్: పట్టణంలో కొలువైన దుర్గమ్మ, పెద్దమ్మ దేవతలకు మంగళవారం ఘనంగా బోనాలు సమర్పించారు. దుర్గానగర్, రాజేంద్రనగర్, తొగట వీధి వార్డుల నుంచి మహిళలు బోనాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవార్లకు సమర్పించారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

కదిరి టౌన్: పట్టణంలోని కోనేరు సర్కిల్‌లో గుర్తు తెలియని వ్యక్తి(65)మృతి చెందినట్లు పట్టణ సీఐ తమ్మిశెట్టి మధు తెలిపారు. ఇతను పట్టణంలో యాచక వృత్తితో జీవిస్తుండేవాడని, అనారోగ్యంతో మృతి చెందినట్లు తెలిపారు. అనంతరం మున్సిపాలిటీ సిబ్బందికి సమాచారం ఇవ్వగా వారు వచ్చి మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు.

'జగనన్న సురక్ష' శిబిరాలకు విశేష స్పందన



ధర్మవరం: లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి



తగరకుంటలో ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

నల్లమాడ: ప్రజా సమస్యల పరిష్కారం కోసం వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. ప్రతి సచివాలయం పరిధిలో ధ్రువపత్రాలు పంపిణీ చేస్తుండటంతో జనం పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమకు అవసరమైన పత్రాలు అందుకుంటున్నారు. నల్లమాడ మండలంలోని వేళ్లమద్ది గ్రామ సచివాలయం పరిధిలో మంగళవారం అధికారులు 'జగనన్న సురక్ష' ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. వేళ్లమద్ది, కొండికింద తండా సర్పంచ్‌లు బొజ్జేనాయక్, పార్వతీబాయి, వైఎస్ ఎంపీపీ కే. సూర్యనారాయణ, ఎంపీడీఓ కొండన్న, డిప్యూటీ తహసీల్దార్(రీ సర్వే) మల్లికార్జున రెడ్డి పాల్గొని 700 ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.

ధర్మవరం: పట్టణంలోని శివానగర్ పార్కులో మంగళవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న పాల్గొని లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందించారు. చైర్‌పర్సన్ మాట్లాడుతూ 11 రకాల సర్టిఫికెట్లకు సర్వీస్ ఫీజు లేకుండా ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. శివానగర్, తిక్కస్వామినగర్, కేశవనగర్ నుంచి 2270 దరఖాస్తులు వచ్చాయని, త్వరలోనే సర్టిఫికెట్లు పంపిణీ చేస్తామని కమిషనర్ తెలిపారు. వార్డు సచివాలయాల కన్వీనర్ మాసపల్లి సాయికుమార్, కౌన్సిలర్లు గడ్డం వరలక్ష్మి, బ్రహ్మయ్య ఆచారి, టీపీఓ సుబ్బరాయుడు, ఎన్నికల తహసీల్దార్ అనిల్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ మేనేజర్ వన్నూర్‌స్వామి పాల్గొన్నారు.

కనగానపల్లి: తగరకుంటలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ కుంపటి భాగ్యమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు మారుతీప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం స్థానిక సచివాలయం ద్వారా మంజూరైన ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు. తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీఓ అలివేలమ్మ, ఈఓఆర్డీ అనిల్‌కుమార్, మండల అగ్రీ బోర్డు చైర్మన్ వెంకటరాముడు, డైరెక్టర్ దాసరి ప్రభాకర్, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమరనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఓడీ చెరువు: నల్లగుట్లపల్లిలో మండల ప్రత్యేకాధికారి రమేష్ హాజరై జగనన్న సురక్ష పథకం గురించి ప్రజలు తెలియచేశారు. డిప్యూటీ తహసీల్దార్ రెడ్డిశేఖర్, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రెడ్డెప్ప, సర్పంచు శివశంకర్‌రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

అమడగూరు: చీకిరేవులపల్లి గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని 295 మందికి సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తోందన్నారు. ప్రత్యేకాధికారి చంద్రశేఖర్‌రెడ్డి, కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ జయప్ప, ఎంపీడీఓ మునెప్ప, తహసీల్దార్ వెంకటరెడ్డి, సర్పంచ్ సురేంద్రరెడ్డి, కార్యదర్శి చంద్ర పాల్గొన్నారు.

గాండ్లపెంట: కటారుపల్లి సచివాలయ పరిధిలో 796 మందికి ధ్రువీకరణపత్రాలు అందజేశారు. ఎంపీడీఓ యాదవేంద్ర, తహసీల్దార్ హమీద్‌బాషా, ఈఓఆర్డీ సునీత, గ్రామ కార్యదర్శి మహమ్మద్‌రఫీ, పోరెడ్డిచంద్రశేఖరరెడ్డి, గజ్జలరవీంద్రారెడ్డి, ఫయాజ్ అలీ, భాస్కరరెడ్డి, నాగభూషణంరెడ్డి పాల్గొన్నారు.

ముదిగుబ్బ: గుడ్డంపల్లి తండా, ఏపీపల్లి తండాలలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. లబ్ధిదారులకు వివిధ రకాల సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. మండల ప్రత్యేకాధికారి నరసింహమూర్తి, తహసీల్దార్ నాగేంద్ర, ఎంపీడీఓ విజయలక్ష్మి పాల్గొన్నారు.

పుట్టపర్తి అర్బన్: పుట్టపర్తి మండలం కొట్లపల్లిలో రాచువారిపల్లి సచివాలయ పరిధిలో మండల ప్రత్యేక అధికారి శుభదాస్, ఎంపీపీ ఏవీ రమణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మీనరసమ్మ, ఎంపీడీఓ అశోక్‌కుమార్‌రెడ్డి పాల్గొని 461 సర్టిఫికెట్లు అందజేశారు. సర్పంచ్ కుల్లాయిరెడ్డి, నరసారెడ్డి, గంగాద్రి, వెంకటరెడ్డి, శేషాద్రిరెడ్డి పాల్గొన్నారు.

పుట్టపర్తి: బుక్కపట్నం మండలం కృష్ణాపురం గ్రామ సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సర్పంచ్ హుసేన్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, ప్రత్యేకాధికారి రాజశేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాలకు కమిటీలు

పుట్టపర్తి అర్బన్: ఓడీచెరువు మండలానికి వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాలకు కమిటీలు ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి తెలిపారు. పంచాయతీ విభాగ కమిటీ అధ్యక్షుడిగా అల్లాపల్లి వెంకటేష్ ప్రసాద్, ఉపాధ్యక్షులుగా జగన్‌మోహన్ చౌదరి, భాస్కర్‌రెడ్డి ని నియమించారు. లీగల్ కమిటీ అధ్యక్షుడిగా డబురువారిపల్లి జయచంద్ర రెడ్డి, ఉపాధ్యక్షులుగా జయరాంనాయుడు, రామక్రిష్ణారెడ్డి, ట్రేడ్ యూనియన్ కమిటీ అధ్యక్షుడిగా లింగాలవారిపల్లి శివశంకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా సుభహాన్, మద్దక కిష్టప్పను ఎంపిక చేశారు. సేవాదల్ విభాగానికి అధ్యక్షుడిగా వెంకటాపురం చెన్నారెడ్డి, ఉపాధ్యక్షులుగా కేశప్ప, గోవిందరెడ్డి, పబ్లిసిటీ విభాగానికి అధ్యక్షుడిగా అల్లాపల్లి విద్యాసాగర్‌రెడ్డి , ఉపాధ్యక్షులుగా ఆరీఫ్‌ఖాన్, బయపరెడ్డిని నియమించారు.